





అవినీతిపై అక్షర సమరం

మన **అంకుశం**

సంచలన సాయంకాలం దినపత్రిక








ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 318 | బుధవారం 1 అక్టోబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-




# తుగ్లక్ పాలన పోయింది..
# ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది

- ఏపీలో ప్రతీ నెలా పెన్షన్ పండుగే
- నవంబర్ 4న ఆటో డ్రైవర్ సేవ పథకానికి శ్రీకారం
- రూ. 2 వేల కోట్లతో ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం
- పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా పింఛన్లు పంపిణీ చేసిన సీఎం
- విజయనగరం జిల్లా దత్తి ప్రజా వేదికలో సీఎం చంద్రబాబు



**(అంకుశం ప్రతినిధి, గజపతినగరం/ దత్తి, అక్టోబర్ 1):**

గతంలో పాలకులు వస్తున్నారంటే పరదాలు కట్టేవారు. వచ్చిన వాళ్లు వెళ్లకుండా గోతులు తవ్వేవారు. గత ప్రభుత్వంలో ప్రజలు స్వేచ్ఛగా ఉండే పరిస్థితులు లేవు. 2024లో ప్రజలకు స్వేచ్ఛ ,స్వాతంత్ర్యం వచ్చింది. రాష్ట్రంలో తుగ్లక్ పాలన పోయి ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఒకటో తేదీన పింఛన్ల పంపిణీతో గ్రామాలన్నీ కళకళలాడుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పండుగను రాష్ట్రంలో అమలు చేస్తున్నామని తెలిపారు. పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా బుధవారం విజయనగరం జిల్లా గజపతి నియోజకవర్గం దత్తి గ్రామంలో సీఎం పర్యటించారు. లబ్ధిదారుల ఇంటికి వెళ్లి స్వయంగా పింఛన్లు అందించారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న పొంతూరు అప్పలరాజుకు, ఆయన తల్లికి పింఛను అందజేశారు. అనంతరం ప్రభుత్వ పథకాల అమలు తీరుపై వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. ఒకప్పుడు పండుగ చేసుకోవాలన్నా ఇబ్బందిగా ఉండేదని ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక ప్రజలకు ప్రతి నెలా పండుగ వస్తోందని సీఎం అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత నేటితో కలిపి 16 నెలల్లో రూ. 48,019 కోట్లు పింఛన్లపై ఖర్చు చేసిన ఏకైక ప్రభుత్వం మనదే. రాష్ట్రవ్యాప్తంగా 50,765 మందికి రూ. 2,745 కోట్లు పింఛన్లు కింద పంపిణీ చేస్తున్నాం. వద్ధాప్య పింఛనుదారు చనిపోతే అతని భార్యకువెంటనే వితంతు పింఛన్ మంజూరు చేస్తున్నాం. ఈ నెలలో కొత్తగా 10,578 మందికి రూ. 4.23 కోట్లు వితంతు పింఛన్లు ఇస్తున్నాం. 2 నెలలు పెన్షన్ తీసుకోని - మిగతా2లో







# ఢిల్లీలో మాజీ స్పీకర్ బాలయోగి జయంతి వేడుకలు

## హాజరైన లోకసభ స్పీకర్ బిర్లా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**అంకుశం ప్రతినిధి అమరావతి అక్టోబర్ 1**





తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లోకసభ మాజీ స్పీకర్ జిఎంసి బాలయోగి జయంతి వేడుకలు ఢిల్లీలోని పార్లమెంటు సెంట్రల్ హాల్లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో లోక్సభ స్పీకర్ ఓం బిర్లా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు బాపట్ల ఎంపీ టీ కృష్ణ ప్రసాద్ బాలయోగి పటానికి పుష్పాంజలి ఘటించారు బాలయోగి స్పీకర్ గా పనిచేసిన సమయంలో ఆయన సేవలను ఓం బిర్లా గుర్తు చేసుకున్నారు ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు రామ్మోహన్ నాయుడు కేంద్ర మంత్రి మాట్లాడుతూ దళితనేతగా బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వారి అభ్యున్నత కోసం ఎంతగానో బాలయోగి శ్రమించారని గుర్తు చేసుకున్నారు తెలుగుదేశం పార్టీ ప్రతిష్ట కోసం ఢిల్లీలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం లోకసభ స్పీకర్గా తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన ఘనత బాలయోగిధి అని గుర్తు చేసుకున్నారు ఆయన చూపిన మార్గంలో ఇప్పటికే తెలుగుదేశం పార్టీ పనిచేస్తున్నదని మేమందరము ఆయన బాటలో పయనిస్తున్నామని ఆయన మాకందరికీ స్ఫూర్తి అని సానా సతీష్ బాబు అన్నారు ఆయన జీవితం ఆయన పడిన శ్రమ ఎప్పటికీ వృత్తాకాదని తెలుగుదేశం పార్టీ బాలయోగిని ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని ఆయన చూపిన బాటలో తెలుగుదేశం పార్టీ పని చేస్తున్నదని సానా సతీష్ బాబు అన్నారు

# మాదంతా ఖాకీ బుక్..
# పింక్ బుక్ తెలీదు

- తన మొదటి ఛాలెంజ్ లోకల్ బాడీ ఎన్నికలు
- శాంతియుతంగా ఎన్నికలు పూర్తి చేయడానికి సన్నద్ధం అవుతున్నాం
- పోలీస్ శాఖలో 17,000 ఖాళీలు ఉన్నాయి
- ఆ నియామకాలు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటాం
- బేసిక్ పోలీసింగ్‌తో సాంకేతికతను ఉపయోగించుకుని మరింత సమర్థవంతంగా పని చేస్తాం

**హైదరాబాద్**




తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా శివధర్ రెడ్డి ఈరోజు (బుధవారం) బాధ్యతలు చేపట్టారు. పండితుల వేద మంత్రాల నడుమ డీజీపీగా శివధర్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. డీజీపీగా నియమించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఏ లక్ష్యంతో తనను నియమించారో అందుకు అనుగుణంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. తన మొదటి ఛాలెంజ్ లోకల్ బాడీ ఎన్నికలని తెలిపారు. శాంతియుతంగా ఎన్నికలు పూర్తి చేయడానికి సన్నద్ధం అవుతున్నామని చెప్పారు. పోలీస్ శాఖలో 17,000 - మిగతా3లో

# జైలులో నన్ను
# టెర్రరిస్టులా ట్రీట్ చేశారు



- 'అక్రమ కేసులతో నేను అధైర్యపడను.
- టీడీపీ ప్రభుత్వం నాపై తప్పుడు కేసులు పెట్టింది
- వేధించడానికే నాపై కేసులు పెట్టారు




## స్మార్ట్ సిటీల నిర్మాణం కోసం దక్షిణ కొరియాలో మంత్రుల పర్యటన

స్మార్ట్ లైఫ్ వీక్ ఎక్స్ పోను సందర్శించిన మంత్రి నారాయణ, సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు

## నిన్న
## పోలవరం-బనకచర్ల అన్నారు.. నేడు
# పోలవరం-సోమశిల అంటున్నారు

- పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై నోరు మెదపడంలేదు
- నీటిపారుదల ప్రాజెక్టుల సమస్యలపై అఖిలపక్షం ఏర్పాటు చేయాలి
- సీఎం చంద్రబాబును డిమాండ్ చేసిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

**(అంకుశం ప్రతినిధి, అమరావతి, అక్టోబర్ 1):**



రాష్ట్రంలో నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణం, సమస్యల పరిష్కారానికి తక్షణమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర విభజన తర్వాత సీఎంగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్టుకు అధిక ప్రాధాన్యత ఇచ్చి 'పోలవరం సోమవారం' అనే నినాదాన్ని తీసుకొచ్చారు. ఆనాడు రాష్ట్ర వ్యాప్తంగా బస్సులు ఏర్పాటు చేసి అన్ని జిల్లాల నుండి ప్రజానీకాన్ని పోలవరం ప్రాజెక్టు వద్దకు తీసుకెళ్లి, ప్రాజెక్టు నిర్మాణం గురించి వివరించారు. రెండో సారి ముఖ్యమంత్రి అయ్యాక పోలవరం గురించి మాట్లాడటం మానేశారు. కేంద్ర ప్రభుత్వం పోలవరం ఎత్తు తగ్గిస్తే దాని గురించి నోరు మెదపడంలేదు. ఇప్పుడేమో కొత్తగా పోలవరం%-%బనకచర్ల ద్వారానే రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని చెబుతున్నారు. ఇప్పుడు మాటమార్చి పోలవరం%-%సోమశిల అంటున్నారని ధ్వజమెత్తారు. నీటి ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో ఆరు నెలలకొకసారి నినాదాన్ని మార్చడం, ప్రజలను గందరగోళపరచడం సరికాదు. రాష్ట్రంలోని ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణంపై సమగ్ర చర్చ జరగాలని డిమాండ్ చేశారు.

# పాపం సుజనా చౌదరి

**విజయవాడ :** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే సుజనా చౌదరి హ్యాపీగా లేరని తెలుస్తుంది. ఒకప్పుడు తెలుగుదేశం పార్టీలో టిక్కెట్లను ఇప్పించిన వ్యక్తి ఇప్పుడు బీజేపీలో టిక్కెట్ కోసం అడుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత ఎన్నికల్లో విజయవాడ పార్లమెంటు స్థానాన్ని సుజనా చౌదరి ఆశించారు. కానీ తెలుగుదేశం పార్టీకి పొత్తులో భాగంగా వెళ్లింది. మరొకస్థానమయినా కేటాయిస్తారనుకున్నారు. కానీ చివరకు బీజేపీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి సుజనా చౌదరిని పరిమితం చేసింది. రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించిన సుజనా చౌదరి ఇప్పుడు కేవలం పశ్చిమ నియోజకవర్గానికే లిమిట్ కావాల్సివచ్చింది. పార్టీ అధ్యక్ష పదవిని ఆశించినప్పటికీ అది మాధవ్ కు దక్కడంతో ఆయన హతాశులయ్యారు.ఇక బీజేపీ నుంచి రాష్ట్ర మంత్రివర్గంలో తనకు చోటు దక్కుతుందని భావించినప్పటికీ అది కూడా చివరకు దక్కలేదు. నామమాత్రపు ఎమ్మెల్యేగానే ఆయన మిగిలిపోవాల్సి వచ్చింది. గెలిచారు కాబట్టి విజయవాడ



పశ్చిమ నియోజకవర్గంలో అడపా దడపా పర్యటిస్తున్న సుజనా చౌదరి ఎక్కువ సమయాన్ని హైదరాబాద్ లోనే గడుపుతున్నారని అంటున్నారు. ఆయన ఢిల్లీ ప్రయాణాలు కూడా పెద్దగా చేయడం లేదు. ఒకనాడు ఢిల్లీలో బీజేపీ పెద్దల వద్ద దగ్గరగా మసిలిన సుజనా చౌదరి నేడు పశ్చిమ నియోజకవర్గంలోని బీజేపీ ద్వితీయ శ్రేణి నేతలతో ముచ్చటించుకోవాల్సి వస్తుంది. ఇది ఆయనలోని అసహనం బయటకు అప్పుడప్పుడు కనిపిస్తుంది. బీజేపీపై ఆగ్రహమా? కూటమి ప్రభుత్వంపై కోపమా? అన్నది తెలియదు కానీ మొత్తం మీద ఆయన అసంతృప్తిలో ఉన్నారు. ఇటీవల ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి కూటమి ప్రభుత్వంపై సంచలన కామెంట్స్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదిహేడు నెలలు గడుస్తున్నప్పటికీ గత వైసీపీ ప్రభుత్వ పాలనలానే నడుస్తుందని అన్నారు. అమరావతి రైతుల సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదిహేడు నెలలవుతున్నా వారి సమస్యలను పరిష్కరించలేదన్నారు. రుషికొండ ప్యాలెస్ నిర్మాణంపై గతంలో విపక్షంలో ఉన్నప్పుడు అనేక విమర్శలు చేశామని, అయితే అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలవుతున్నప్పటికీ దానిపై ఇంతవరకూ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఇలా సుజనా చౌదరి తమ అక్కసును ఇలా వెళ్లగక్కుతున్నారని అంటున్నారు. మరి సుజనా చౌదరి ఆంతర్యమేంటో తెలియదు కానీ మొత్తం మీద ఆయన కొంత అసహనంగానే ఉన్నట్లు కనిపిస్తుంది.

# పెట్టుబడుల కోసం పరుగో... పరుగు

**విశాఖపట్టణం :** విశాఖలో అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సు జరగనుంది. ప్రతిష్టాత్మకంగా నిర్వహించి ఏపీకి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఇప్పటికే సీఎం చంద్రబాబు, నారా లోకేష్ బృందం సింగపూర్లో పర్యటించింది. అక్కడి పారిశ్రామికవేత్తలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించింది. అయితే తాజాగా విశాఖలో పెట్టుబడుల సదస్సుకు సంబంధించి ఢిల్లీ పర్యటనకు వెళున్నారు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్. మధ్యాహ్నంకి ఢిల్లీ చేరుకొని.. ఢిల్లీలో భారత పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. ఐటిసి మౌర్యలో జరిగే సిఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ కర్టెన్ రైజర్ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొంటారు. అక్కడే పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక విజ్ఞప్తి చేస్తారు. సీఐఐ ఆధ్వర్యంలో విశాఖలో జరగనున్న పెట్టుబడుల సదస్సుకు తరలిరావాలని కోరనున్నారు.విశాఖ పెట్టుబడుల సదస్సును ఏపీ ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. ముందుగానే సన్నాహాలు ప్రారంభించింది. ఇప్పటికే సీఎం చంద్రబాబు బృందం సింగపూర్ లో పర్యటించి అక్కడి పారిశ్రామికవేత్తలతో సమావేశం అయింది. విశాఖలో జరిగే పెట్టుబడుల సదస్సుకు వస్తే ఏపీ ప్రభుత్వం అన్ని విధాల ప్రోత్సాహాలు అందిస్తామని చెప్పారు సీఎం చంద్రబాబు. అంతకుముందు లండన్ లో పర్యటించారు నారా లోకేష్. అలాగే దావోస్ పర్యటనకు కూడా వెళ్లారు. ఆ సమయంలో కూడా దిగ్గజ పారిశ్రామికవేత్తలతో సమావేశం అయ్యారు. వారితో ప్రత్యేక రోడ్డు షో నిర్వహించారు. వాటి ఫలితాలు ఇప్పుడిప్పుడే కనిపిస్తున్నాయి. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. విశాఖ సదస్సుతో భారీగా పెట్టుబడులు తేవాలన్నది ప్రభుత్వ ప్రణాళికగా తెలుస్తోంది.మరోవైపు ఏపీ మంత్రుల బృందం దక్షిణ కొరియాలో పర్యటించింది. విశాఖలో నిర్వహించనున్న పారిశ్రామిక పెట్టుబడుల సదస్సుకు తరలి రావాలని అక్కడి ప్రతినిధులను కోరారు మంత్రులు. మంత్రులు నారాయణ, బీసీ జనార్దన్ రెడ్డి తో పాటు సీనియర్ అధికారులు ఈ బృందంలో ఉన్నారు. దక్షిణ కొరియా రాజధాని సియోల్ లో ఎల్జి కంపెనీ ప్రతినిధులతో మంత్రుల బృందం సమావేశం అయింది. మరోవైపు విద్యుత్తు వస్తువుల తయారీకి సంబంధించి ఎల్ ఎస్ గ్రూప్ కంపెనీ ప్రతినిధులతో కూడా సమావేశం అయింది. మెడికల్, స్మార్ట్ సూట్ తయారీలో అగ్రగామిగా ఉన్న సు ఆల్ సంస్థ చైర్మన్ చివోంగు లీతో కూడా సమావేశం అయ్యింది మంత్రుల బృందం. వారంతా విశాఖ పెట్టుబడుల సదస్సుకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు మంత్రుల బృందం చెబుతోంది. మొత్తానికైతే విశాఖలో పెట్టుబడుల సదస్సును ప్రతిష్టాత్మకంగా తీసుకుంది ఏపీ ప్రభుత్వం. సీఎం చంద్రబాబు తో పాటు మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. మరి ఈ పెట్టుబడుల సదస్సులో ఏ స్థాయిలో.. పరిశ్రమలు ఏర్పాటుకు దిగ్గజ పారిశ్రామికవేత్తలు ముందుకొస్తారో చూడాలి.

**క్వాంటం కంప్యూటింగ్ అంతా రెడీ**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు .. రాష్ట్ర వృద్ధి లక్ష్యాలను, పెట్టుబడుల ఆకర్షణ విధానాలను ఢిల్లీ వేదికగా జరిగిన సదస్సులో పారిశ్రామిక లోకానికి వివరించారు. ఢిల్లీలో జరిగిన కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ పార్టనర్‌షిప్ సమ్మిట్ కర్టెన్ రైజర్ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు.. ఏపీలో ఉన్న పెట్టుబడి అవకాశాలను వెల్లడించారు. ఈ సందర్భంగా సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్ డాక్యుమెంటరీని సీఎం చంద్రబాబు ఆవిష్కరించిన తర్వాత మాట్లాడారు. ఆదాయాన్ని సృష్టించడం ద్వారానే ప్రజలకు మెరుగైన సేవలను అందించగలమని పేర్కొన్న చంద్రబాబు.. తద్వారా పేదరికాన్ని సమూలంగా నిర్మూలించగలమని స్పష్టం చేశారు. 2024-2025 ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ 8.25 శాతం వృద్ధిరేటును సాధించిందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 15 నెలల్లోనే పలు కీలక విధానాలను తీసుకువచ్చిందని వెల్లడించారు. సులభతర వాణిజ్యం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందని తేల్చి చెప్పారు. ఏపీ ఇప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మారినట్లు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏడోసారి సీఐఐ భాగస్వామ్య సదస్సు నిర్వహించబోతున్నట్లు తెలిపిన చంద్రబాబు.. రాష్ట్రాలను ప్రమోట్ చేయడానికి, పెట్టుబడులను ఆకర్షించడానికి సీఐఐ ఒక శక్తిమంతమైన వేదిక అని వెల్లడించారు.భారత్ నుంచి దావోస్ వెళ్తున్న నాయకుల్లో తాను ముందుంటానని.. సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రపంచ పారిశ్రామికవేత్తలతో తాము సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. రాష్ట్రాల భాగస్వామ్యం లేకుండా భారత దేశ వృద్ధి సంపూర్ణం కాదని ఈ సందర్భంగా చంద్రబాబు తేల్చి చెప్పారు. స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 నినాదంతో తాము ముందుకెళున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 2.47 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే లక్ష్యాన్ని పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ లక్ష్య సాధన కోసం 10 నిర్దిష్ట విధానాలను అనుసరిస్తున్నామని చెప్పారు.ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ప్రైవేటు వ్యక్తుల భాగస్వామ్యంతో కూడిన సమ్మిళిత వృద్ధిరేటు (పీ4 విధానాన్ని) విధానం అమలు చేస్తున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. వెయ్యి కిలోమీటర్ల తీర ప్రాంతం ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న అతిపెద్ద బలమని.. రాష్ట్రంలో ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

# ఈ యుగంలో జాతీయ చైతన్య సద్గుణ అవతారం సంఘ్

న్యూఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో బుధవారం జరిగిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా రూపొందించిన స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది విజయ దశమి నుంచి 2026 విజయదశమి వరకు సంఘ్ శతాబ్దిని జరుపుతుందని.. సంస్థ శతాబ్ది ఉత్సవాలను వీక్షించే అదృష్టం మాకు కలిగిందన్నారు. ఈ సందర్భంగా ఆర్‌ఎస్‌ఎస్ స్వచ్ఛంద సేవలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆర్ఎస్ వ్యవస్థాపకుడు కేశవ్ బలీరామ్ హెడ్గేవార్‌కు నివాళులర్పించారు. విజయదశమి సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రేపు విజయ దశమి అనే గొప్ప పండగను జరుపుకోబోతున్నామని.. అన్యాయంపై న్యాయం విజయం, అసత్యంపై సత్యం, చీకటిపై వెలుగు సాధించిన విషయంగా పేర్కొన్నారు. వందేళ్ల కిందట ఇంత గొప్ప పండుగ సందర్భంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపన యాదృచ్ఛికం కాదన్నారు. ఇది వేల సంవత్సరాలుగా కొనసాగుతున్న సంప్రదాయం పునరుజ్జీవనం, ఆ యుగం సవాళ్లను ఎదుర్కోవడానికి ఎప్పటికప్పుడు కొత్త అవతారాల్లో జాతీయ చైతన్యం వ్యక్తమవుతుందని.. ఈ యుగంలో సంఘ్



శాశ్వతమైన జాతీయ చైతన్యం సద్గుణ అవతారమన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ తన అద్భుతమన ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ నేడు భారత ప్రభుత్వం ప్రత్యేకంగా పోస్టల్ స్టాంప్, స్మారక నాణేలను విడుదల చేసిందన్నారు. వాటి ప్రత్యేకతను వివరిస్తూ.. రూ.100 నాణెం ఒక వైపు జాతీయ చిహ్నం, మరొక వైపు వరద ముద్రలో సింహంతో కూడిన భరతమాత చిత్రం ఉందని తెలిపారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో భారత మాత చిత్రం భారత కరెన్సీపై కనిపించడం ఇదే మొదటిసారి కావొచ్చన్నారు. ఈ నాణెంపై ఆర్‌ఎస్‌ఎస్ నినాదం 'రాష్ట్రే స్వాహా, ఇదం రాష్ట్రాయ ఇదం న మమ' కూడా ఉందన్నారు. సంఘ్ గురించి మాట్లాడుతూ.. సాధారణ ప్రజలంతా కలిసి వచ్చి అసాధారణమైన, అపూర్వమైన పని చేస్తారన్నారు. నేటికీ సంఘ్ శాఖల్లో వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన అందమైన ప్రక్రియను చూస్తున్నామన్నారు. సంఘ్ శాఖా మైదానం ఒక స్ఫూర్తిదాయకమైన భూమి, ఇక్కడ స్వచ్ఛంద సేవకుడు అహం నుంచి స్వయం వరకు ప్రయాణం ప్రారంభిస్తాడని.. సంఘ్ శాఖలు వ్యక్తిత్వ వికాసానికి త్యాగపూరిత వేదికలని పేర్కొన్నారు. సంఘ్‌పై జరిగిన కుట్రలను కూడా ప్రధాని మోదీ ప్రస్తావించారు. స్వాతంత్ర్యం తర్వాత సంఘ్‌ను అణిచివేయడానికి ఎలా ప్రయత్నాలు జరిగాయో మనం చూశామని.. ప్రధాన స్రవంతిలోకి రాకుండా నిరోధించడానికి లెక్కలేనన్ని కుట్రలు జరిగాయన్నారు. పరమ పూజ్య గురూజీని తప్పుడు కేసులో ఇరికించారని.. జైలుకు కూడా పంపారన్నారు. 'కొన్నిసార్లు నాలుక దంతాల కింద నొక్కినప్పుడు, అది నలిగిపోతుంది. కానీ, మనం దంతాలు విరగ్గొట్టకోము. ఎందుకంటే దంతాలు మనవే. నాలుక కూడా మనదే' అన్నారు. సంఘ్ ప్రారంభం నుంచి దేశభక్తి, సేవకు పర్యాయపదమని.. విభజన బాధ లక్షలాది కుటుంబాలను నిరాశ్రయులను చేసినప్పుడు, స్వచ్ఛంద సేవకులు శరణార్థులకు సేవ చేవారన్నారు.

## పండగ వేళ గుడ్‌న్యూస్ చెప్పనున్న కేంద్రం..

# ఉద్యోగులకు డీఏ పెంపు?

పండగ వేళ కేంద్ర ప్రభుత్వంలోని ఉద్యోగులకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం శుభవార్త చెప్పనున్నట్లు తెలుస్తోంది. డియర్‌నెస్ అలవెన్స్ (కరవు భత్యం) సవరణ చేయనున్నట్లు తెలిసింది. నేడు ప్రధాని అధ్యక్షతన జరిగే సమావేశంలో కేంద్ర మంత్రివర్గం దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా తెలిపాయి. మంత్రివర్గం ఆమోదం తర్వాత సవరించిన డీఏ జులై 1 నుంచే అమల్లోకి రానుంది. ప్రభుత్వ నిర్ణయంతో దాదాపు కోటి మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఉపశమనం లభించనుంది. కేంద్ర ప్రభుత్వం సాధారణంగా ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ పెంచుతుంది. ఇది జనవరి, జులైల్లో జరగాల్సి



ఉన్నప్పటికీ ఏటా మార్చి, అక్టోబరులో ప్రకటిస్తూ వస్తోంది. ఆలస్యంగా ప్రకటించినా.. బకాయిలతో కలిపి జనవరి, జులై నుంచే చెల్లిస్తారు. ముఖ్యంగా డీఏ సవరణ కోసం ఆల్ ఇండియా కన్జ్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ఫర్ ఇండస్ట్రియల్ వర్కర్స్‌ను ప్రాతిపదికగా తీసుకుంటుంది. ఇదే ద్రవ్యోల్బణాన్ని అంచనా వేస్తుంది. ఈ ఏడాది మార్చిలో 2శాతం పెంచింది. దీంతో డియర్‌నెస్ అలవెన్స్ రేటు 53శాతం నుంచి 55శాతానికి పెరిగింది. ఇప్పుడు ఎంత మేర పెంచుతారన్నదానిపై క్లారిటీ లేదు. గతేడాది అక్టోబర్‌లో మాత్రం దీపావళి కానుకగా డీఏ 3 శాతం పెంచిన విషయం తెలిసిందే. కేంద్రం డీఏను సవరించిన నేపథ్యంలో రాష్ట్రాలు సైతం తమ ఉద్యోగులకు ఆ మేరకు డీఏ పెంచే అవకాశం ఉంటుంది.

## తుగ్లక్ పాలన పోయింది.. ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది

-మొదటిపేజీ తరువాయి

1,34,023 మందికి రూ.108 కోట్లు, 3 నెలలుగా పింఛన్లు తీసుకోని 11,545 మందికి రూ.14 కోట్లు విడుదల చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో ఒకటి రెండు నెలలు పింఛను తీసుకోకపోతే కట్ చేసేవాళ్లని, ప్రజా ప్రభుత్వంలో పేదలకు న్యాయం చేయాలనే ఏకైక ధ్యేయంతో రెండు నెలలు పింఛను తీసుకోకపోయినా మూడో నెల ఇస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమల్లో మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశామని ముఖ్యమంత్రీ చంద్రబాబు తెలిపారు. ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం అమలు చేస్తున్నాం. ఇందుకోసం రూ.10,090 కోట్లు ... 63.77 లక్షల మంది విద్యార్థుల తల్లులకు బ్యాంకు ఖాతాలో నగదు జమ చేశాం. డ్రైవర్ల కష్టాలు నాకు తెలుసు కాబట్టే వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు పథకం తెస్తున్నామని సీఎం అన్నారు. ఉచిత బస్సు పథకం వల్ల ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు ఆదాయం తగ్గకుండా ఉండేందుకు ఈ నెల 4న ఆటో డ్రైవర్ సేవలో పథకానికి శ్రీకారం చుడుతున్నాం. ఒక్కో ఆటో డ్రైవర్‌కు ఏడాదికి రూ.15,000 ఆర్థిక సాయం ఇస్తాం. దాదాపు 2.90 లక్షల మంది ఆటోడ్రైవర్లు ఈ పథకానికి అర్హులుగా గుర్తించాం. ఈ పథకం అమలుకు ఏడాదికి రూ.435 కోట్లు ఖర్చు చేస్తున్నాం. 2029 నాటికల్లా రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికీ ఇల్లు కట్టించే బాధ్యత తనదని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పటికే 3 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేశామని, వచ్చే ఏడాది జూన్ కల్లా మరో 6 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు.

## జైలులో నన్ను టెర్రరిస్టులా ట్రీట్ చేశారు

-మొదటిపేజీ తరువాయి

కేసులు పెట్టారు. ఇలా అక్రమ కేసులు పెట్టి సాధించింది ఏంటి?.. పైశాచిక ఆనందం తప్ప మరేమీ లేదు. నన్ను అరెస్ట్ చేసి నా తల్లిదండ్రులను మానసిన వేదనకు గురి చేశారు. 73 రోజులు.. దాదాపు రెండు నెలలు జైల్లో పెట్టారు. గౌరవ కోర్టు నాకు బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ ఆర్డర్‌లో కోర్టు చెప్పినవన్నీ నిజాలే. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నా. చివరిగా ఒకటే చెబుతున్నా.. నేను ఎక్కడా వెనక్కి తగ్గేది లేదు. ప్రజలు అందరూ గమనిస్తున్నారు. ప్రభుత్వం చేయాల్సిన పనులు పక్కన పెట్టి డైవర్షన్ చేస్తున్నారు. నాకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ఎప్పుడు తెలుగుదేశం(%ఱజా%) పార్టీ అధికారం ఉన్నా.. తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్‌లు చేస్తున్నారు. 2014-2019 మధ్య కూడా నాపై తప్పుడు కేసులు పెట్టారు. టీడీపీ అధికారంలో ఉన్న ప్రతీసారి.. ఇబ్బందులు పెడుతూనే ఉన్నారు. రకరకాల అక్రమ కేసులు పెట్టి.. డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారు. నన్ను జైలులో దారుణంగా చూశారు. ఏదో టెర్రరిస్టు మాదిరిగా ట్రీట్ చేశారు. ఎవరితో నన్ను మాట్లాడనివ్వలేదు. సీసీ కెమెరాలతో నిఘా పెట్టారు. విజయవాడ నుంచి మానిటరింగ్ చేశారు, అధికారులు కూడా భయపడే పరిస్థితి ఉండేది. నాతో ఒక్క అధికారి కూడా మాట్లాడలేదు. కోర్టు ఆదేశాలు ఇచ్చేవరకు జైలు అధికారులు వసతులు కల్పించలేదు. నన్ను కలిసే వారిపై కూడా నిఘా పెట్టారు. వ్యక్తికి ఉండాల్సిన ప్రాథమిక హక్కులను కూడా ఉల్లంఘించారు' అని చెప్పుకొచ్చారు.

## రాజమహేంద్రవరం-తిరుపతి విమాన సర్వీసు ప్రారంభం

-మొదటిపేజీ తరువాయి

మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, బుచ్చయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ దేవీ నవరాత్రుల్లో తిరుపతికి విమాన సర్వీసులు ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. టికెట్ ధర మొదటి 35 సీట్లకు రూ.1999, తర్వాత 35 సీట్లకు రూ.4000 మూడు నెలలపాటు అందుబాటులో ఉంటుందన్నారు. దిల్లీ, ముంబయికి ప్రారంభించిన విమాన సర్వీసులు నిండుగా నడుస్తున్నాయని చెప్పారు. భవిష్యత్తులో షిర్డీ, వారణాసి, కొచ్చి తదితర ప్రాంతాలకు సర్వీసులు ప్రారంభిస్తామన్నారు. పురందేశ్వరి మాట్లాడుతూ తిరుపతికి విమాన సర్వీసును ప్రారంభించుకోవడం శుభపరిణామమని చెప్పారు. రాజమహేంద్రవరం ఎయిర్‌పోర్టు నుంచి పలు ప్రాంతాలకు కనెక్టివిటీ పెరుగుతోందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ఇది ఎంతో దోహదపడుతుందని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని సర్వీసులు ప్రారంభించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. అలయన్స్ ఎయిర్ విమానయాన సంస్థ ఈ విమాన సర్వీసులను నడపనుంది. దీని ద్వారా ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల వాసులకు ఆకాశయానం ద్వారా ఆధ్యాత్మిక యాత్ర దగ్గరకానుంది. రెండో తేదీ నుంచి షెడ్యూల్ ప్రకారం ఈ సర్వీసు అందుబాటులోకి రానుంది. మంగళ, గురు, శనివారాల్లో అలయన్స్ ఎయిర్ విమానయాన సంస్థ దీన్ని నడపనుంది.

**బాలయోగి జీవితం ఎన్నో తరాలకు ఆదర్శం: రామ్మోహన్ నాయుడు**

దివంగత లోక్‌సభ స్పీకర్ జీఎంసీ బాలయోగి జయంతి సందర్భంగా రామ్మోహన్‌నాయుడు నివాళులర్పించారు. పాత పార్లమెంట్ భవనం సెంట్రల్ హాల్‌లో బాలయోగి చిత్రపటం వద్ద ఆయన అంజలి ఘటించారు. బాలయోగి జీవితం ఎన్నో తరాలకు ఆదర్శమని చెప్పారు. కోనసీమ గడ్డ నుంచి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో లోక్‌సభ స్పీకర్‌గా ఆయన పనిచేసి తెలుగువారి కీర్తిని ఎల్లలు దాటించారన్నారు. ఆయన సేవలు దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సానా సతీశ్, మాజీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాదంతా ఖాకీ బుక్.. పింక్ బుక్ తెలీదు

-మొదటిపేజీ తరువాయి

ఖాళీలు ఉన్నాయని.. ఆ నియామకాలు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. బేసిక్ పోలీసింగ్‌తో సాంకేతికతను ఉపయోగించుకుని మరింత సమర్థవంతంగా పని చేస్తామని డీజీపీ తెలిపారు.

**మావోయిస్టులు.. ఆ భయం వద్దు..**

మావోయిస్టు పొలిట్ బ్యూరో మల్లోజుల వేణు గోపాల్ ఇటీవల ఒక ప్రకటన రిలీజ్ చేశారని.. బయటకు రావడానికి, ఆయుధాలు వదిలి పెట్టడానికి నిర్ణయం తీసుకున్నామంటూ ప్రకటన విడుదల చేశారన్నారు. జనరల్ సెక్రటరీ బసవరాజు ఉన్నపుడే ఆ నిర్ణయం జరిగిందని వేణుగోపాల్ ప్రకటనలో పేర్కొన్నారని చెప్పారు. వేణుగోపాల్ ఇచిన స్టేట్‌మెంట్‌ను జగన్ ఖండించారని.. ప్రజా పోరాట పంథా సక్సెస్ అవల్లేదని మావోయిస్టులే అంటున్నారని డీజీపీ వెల్లడించారు. పోలీసులు వేధిస్తారని భయం లేకుండా ఎలాంటి సంశయం లేకుండా మావోయిస్టుల జన జీవన స్రవంతిలోకి రావాలని విజ్ఞప్తి చేశారు. చాలా మంది ఇప్పటికే పార్టీ నుంచి బయటకు వస్తున్నారని.. రీసెంట్ సెంట్రల్ కమిటీ మెంబర్ కవితక్క కూడా లొంగిపోయారన్నారు. మావోయిస్టులతో తమకు ఇక్కడ సమస్య లేనప్పుడు వాళ్ళతో చర్చలు అనవసరమని చెప్పారు.

**పూర్తి సహకారం...**

సైబర్ సెక్యూరిటీ, ఈగల్ టీంలకు పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. బేసిక్ పోలీసింగ్ - విజువల్ పోలీసింగ్ మానిటరింగ్ సిస్టమ్ ఇంప్రూవ్ చేస్తామన్నారు. 'మాకు ఉన్నదంతా ఖాకీ బుక్.. మాకు పింక్ బుక్ గురించి తెలియదు. ఇతరుల వ్యక్తిత్వ హననానికి పాల్పడేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడితే చర్యలు తీసుకుంటాం' అంటూ నూతన డీజీపీ శివధర్ రెడ్డి హెచ్చరించారు.

**స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థంగా నిర్వహిస్తాం**

రాష్ట్రంలో పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరగా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరతామని నూతన డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. మాకు బలమైన జట్టు ఉంది. క్షేత్రస్థాయిలో సాంకేతికతను వినియోగించుకుంటాం. పోరాట మార్గం వీడేందుకు సిద్ధమని ఇటీవల నక్సల్స్ నేత లేఖ రాశారు. జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని వారిని కోరుతున్నాం. మావోయిస్టుల సిద్ధాంతాలు ఆచరణలో విఫలమయ్యాయని భావిస్తున్నాం. లొంగిపోయిన వారికి అన్ని రకాలుగా అండగా ఉంటాం. రాష్ట్రంలో పోలీసుస్టేషన్ల సంఖ్య కంటే పోలీసుల్లో నైపుణ్యాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటాం. పోలీసు శాఖ ప్రత్యేక విభాగాల్లోని ఖాళీలను నిపుణులతో భర్తీ చేస్తాం" అని డీజీపీ తెలిపారు.

# సృజనాత్మకత వెలికి తీసేందుకే విజయవాడ ఉత్సవ్




- ఎంపీ కేశినేని శివనాథ్.
- విజయవాడ ఐడల్ విజేతలకు ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డితో కలిసి బహుమతులు ప్రధానం చేసిన ఎంపీ కేశినేని శివనాథ్.

**అంకుశం ప్రతినిధి విజయవాడ అక్టోబర్ 01:** విజయవాడ ఉత్సవ్ లో భాగంగా తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన "విజయవాడ ఐడల్" విజేతల బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ఎంపీ కేశినేని శివనాథ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మరో అతిథిగా హాజరైన ఒంగోలు ఎంపీ మా గుంట శ్రీనివాసులురెడ్డితో కలిసి విజేతలకు బహుమతులు ప్రదానం చేసి, ప్రశంసా పత్రాలు అందజేశారు. చిన్నారులను ఆత్మీయంగా పలకరించి వారి అభినందించారు.

ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ "విజయవాడ ఐడల్" వంటి వేదికలు యువతలోని ప్రతిభను వెలికితీసి, వారికి గుర్తింపు తీసుకొస్తున్నాయని తెలిపారు. కళ, సాంస్కృతిక రంగాల్లో విజయవాడ ప్రతిభావంతుల పుట్టినిల్లు అని, ఈ తరహా ఉత్సవాలు నగరానికి మరింత గౌరవాన్ని తీసుకువస్తాయని పేర్కొన్నారు. నేటి పోటీల్లో విజేతలతో పాటు, పాల్గొన్న ప్రతి ఒక్కరే విజేత లేనని , వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయిలను అందుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ ఆధ్వర్యంలో విజయవాడ ఉత్సవ్ అంగరంగ వైభవంగా నిర్వహించడానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిభకు వేదిక, కళలకు ఆదరణ, యువతకు ప్రోత్సాహం - ఇవన్నీ కలిసే విజయవాడ భవిష్యత్తు మరింత వెలుగులు నింపుతుంది" అని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ విజయవాడ నగరంలో జరుగుతున్న "విజయవాడ ఉత్సవ్" రాష్ట్ర సాంస్కృతిక, చారిత్రక, సాహిత్య, కళారూపాలకు ప్రతిరూపంగా నిలుస్తోంది. ఇది కేవలం ఒక వేడుక కాదు, మన ఆంధ్రప్రదేశ్ గర్వకారణం. వివిధ ప్రాంతాల నుంచి కళాకారులు, రచయితలు, సంగీతకారులు పాల్గొని సాంప్రదాయ, ఆధునిక సృజనాత్మకతను ఒకే వేదికపైకి తీసుకువచ్చారు. ఉత్సవం ద్వారా యువతకు మన వారసత్వం పట్ల అవగాహన పెరుగుతుంది. సమాజాన్ని కలిపే వంతెనగా, పాజిటివ్ ఎనర్జీని పంచే వేదికగా ఇది నిలుస్తోంది. విజయవాడ ప్రజల ఆతిథ్యసత్కారం, ఉత్సాహం చూసి నిజంగా గర్వంగా ఉంది" అని తెలిపారు. జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ గద్దె అనురాధ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కళల, సాహిత్య, పర్యాటక ప్రోత్సాహానికి కట్టుబడి ఉన్నందున ఇలాంటి ఉత్సవాలు పెద్ద ఎత్తున విజయవంతం అవుతున్నాయని అభిప్రాయపడ్డారు. విజయవాడ ఉత్సవ్ లాంటి వేడుకలు ప్రతి జిల్లాలో జరగాలి. ఇవి మన సాంస్కృతిక ఏకత్వానికి, ఆర్థిక అభివృద్ధికి పునాది వేస్తాయి" అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్ సతీమణి జానకిలక్ష్మి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి భవ కుమార్, జిజ్ఞాస ఆర్ట్స్ వర్క్స్ సభ్యులు రాధిక, అపర్ణ, కళాకారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# తోపుదుర్తి ప్రకాష్ఐదేళ్లలో ఇళ్లు ఎందుకు కట్టలేదు

- మీ బెదిరింపులకు, మీ బుక్కులకు భయపడే వారు ఎవరూ లేరు
- ప్రకాష్ రెడ్డికి ఎమ్మెల్యే పరిటాల సునీత కౌంటర్
- రామగిరి మండలంలో పింఛన్లు, స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత
- అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందుతాయన్న ఎమ్మెల్యే




**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 1:** రాష్ట్ర చరిత్రలో ఇప్పటివరకు ఎవరూ చేయనంత అవినీతి పేదల ఇళ్లల్లో జరిగిందనిపేదలకు ఇళ్లు నిర్మిస్తామని కోట్ల రూపాయలు అవినీతి చేసిందే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కాదా ఇది జిల్లా ప్రజలకి రాష్ట్ర ప్రజలందరికీ తెలుసుఇప్పుడు కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాడంటూ మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. నువ్వు అంత తోపువే అయితే ఐదేళ్లలో ఎందుకు ఇళ్లు నిర్మించలేదని ప్రశ్నించారు. రామగిరి మండలం పేరూరు పంచాయతీ దుబ్బార్లపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్లు, స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్తూ వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పింఛన్లు అందజేశారు. అలాగే పాత రేషన్ కార్డుల స్థానంలో ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులు కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. పింఛన్లు ఇంటింటికి వచ్చి ఇస్తున్నారా లేదా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉదయం 7గంటలకే ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు పంపిణీ చేస్తున్నారని ప్రజలు సంతోషంగా చెబుతున్నారన్నారు. ఎక్కడా అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా ఇది జరుగుతోందన్నారు. ఇంకా అర్హత ఉన్న వారికి పింఛన్లు అందిస్తామన్నారు. భర్త చనిపోయిన వారికి కుటుంబంలో పింఛన్ తీసుకుంటున్న వారు చనిపోతే.. అర్హత ఉండి కూడా ఇంకా కొందరికి అందడం లేదన్నారు. ఇలాంటి వాటిపై త్వరలోనే సర్వే చేసి అర్హులకు ఇస్తామన్నారు. గతంలో రేషన్ కార్డుల మీద జగన్ రెడ్డి ఫోటోలు వేసుకుని పబ్లిసిటీ చేసుకున్నారని.. కానీ అలాంటివి ఏమీ లేకుండా స్మార్ట్ రేషన్ కార్డులు మహిళల పేరుతో ఇస్తున్నట్టు చెప్పారు. ఎన్నికల ముందు చెప్పినట్టుగా సూపర్ సిక్స్ హామీలన్నీ నెరవేరుస్తున్నామని.. తల్లికి వందనం, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంపై ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. మరోవైపు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చేసిన వ్యాఖ్యల పై తీవ్రంగా స్పందించారు. రాక్రీట్ సంస్థ పేరుతో గత ప్రభుత్వంలో జరిగిన దోపిడీ వందల కోట్లలో ఉందన్నారు. దీనిపై ఇప్పటికే అధికారులు కూడా నివేదికలు ఇచ్చారన్నారు. త్వరలోనే వీటిపై చర్యలు కూడా ఉంటాయన్నారు. ఐదేళ్ల పాటు పేదల సొమ్మును దోపిడీ చేసిందే కాక.. ఇప్పుడు మళ్లీ తగుదునమ్మా అంటూ ఇళ్లు కడుతానంటున్నారన్నారు. దీనికి తోడు నెలకు ఒకసారి వచ్చి కార్యకర్తల్ని, నాయకుల్ని రెచ్చగొట్టి పోతున్నారన్నారు. మీ డిజిటల్ బుక్కులకు, బెదిరింపులకు భయపడేవారు ఎవరూ లేరన్నారు. ఇలాంటి వారి మాటలు నమ్మితే అమాయక కార్యకర్తలు, నాయకులు కూడా కేసుల్లో ఇరుక్కుని ఇబ్బందులు పడుతారని ఎమ్మెల్యే సునీత అన్నారు...

## ఎస్పీ జగదీష్ ని కలసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం అక్టోబర్ 1:** అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ గారిని మర్యాదపూర్వకంగా కలసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు కళ్యాణ్ దుర్గం లో శాంతి పద్ధతులు ఇతర అంశాలపై జిల్లా ఎస్పీ జగదీష్ కు శాసనసభ్యుడు సురేంద్రబాబు వివరించారు

## అలరించిన చిన్నారుల 'దుర్గమ్మ' నృత్య ప్రదర్శనలు




**అంకుశం న్యూస్ విశాఖపట్నం, అక్టోబర్ 1:** దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రపంచ వ్యాప్తంగా వైభవంగా జరుగుతున్నాయి. విశాఖపట్నం మహానగరం గాజువాకలో అతిపెద్ద సెలస్ట్ అపార్ట్మెంట్ లో వందలాది మంది నివాసితుల మధ్య దుర్గమ్మ ప్రాశస్త్యాన్ని కళ్లకు కట్టినట్టుగా చూపేలా చిన్నారుల నృత్య ప్రదర్శనలు అలరించాయి. ప్రధానంగా మహిషాసుర మర్ధని, దుర్గమ్మ దశావతారాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పర్వదినాల్లో ఇలాంటి నృత్య రూపకాలు వాడవాడలా ప్రదర్శితమయ్యేలా పెద్దలు శ్రద్ధ వహిస్తే బాగుంటుంది. ఈ కార్యక్రమానికి హాజరైన సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు నిర్వాహకులను, చిన్నారులను అభినందించారు.

## రాజమహేంద్రవరం ఎయిర్పోర్ట్ నుండి తిరుపతి ఫ్లైట్ సర్వీస్ ప్రారంభించిన రాజకీయ ప్రముఖులు

రాజమహేంద్రవరం To తిరుపతి వారానికి మూడుసార్లు విమాన సర్వీసులు





**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 01:** రాజమహేంద్రవరంలో నూతనంగా రాజమహేంద్రవరం నుండి తిరుపతి కి వారానికి (మంగళ, గురు, శనివారములు) మూడు రోజులు బూరుగుపూడి ఎయిర్పోర్ట్ నుండి తిరుపతి ఫ్లైట్ సర్వీస్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు,రాజమహేంద్రవరం ఎంపీ శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి వర్చ్యువల్ గా హాజరు కావడం జరిగింది. రాజమహేంద్రవరం ఎయిర్పోర్ట్ నుండి తిరుపతి ఫ్లైట్ సర్వీస్ ను ప్రారంభించిన టూరిజం మినిస్టర్ కందుల దుర్గేష్,అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు,టీటీడీ మెంబర్ అక్కినముని కోటేశ్వరరావు, తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్యేలు, తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, తూర్పుగోదావరి జిల్లా కూటమి నాయకులు, ఎయిర్పోర్ట్ ఆథారిటీ అధికారులు పాల్గొన్నారు.

## అధికారులు ఆదేశాలు తో బాణాసంచా తయారీ కేంద్రాలను పరిశీలించిన రామచంద్రపురం పోలీసు సిబ్బంది



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 01:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా SP రాహుల్ మీనా, SP, రామచంద్రాపురం SDPO, బి. రఘువీర్ ఆదేశాల మేరకు, రామచంద్రాపురం CI తమ సిబ్బందితో కలిసి ఈ రోజు బాణాసంచా అమ్మకాలకు లైసెన్స్ తీసుకున్న దుకాణాలను పరిశీలించారు. ఈ తనిఖీలలో భాగంగా, షాపుల్లో బాణాసంచా నిల్వ విధానం, భద్రతా చర్యలు, అమ్మకాల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు పరిశీలించి, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు సూచనలు చేశారు. అలాగే, పోలీసుల అనుమతి లేకుండా బాణాసంచా నిల్వ చేయడం, విక్రయించటం చట్టవిరుద్ధమని ప్రజలకు హెచ్చరిక ఇచ్చారు. ఎవరికైనా ఇలాంటి అనధికారిక నిల్వ లేదా అమ్మకాల సమాచారం తెలిసిన పక్షంలో వెంటనే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఎటువంటి ప్రమాదాలకు గురి కాకుండా సురక్షితంగా దీపావళి పండగను జరుపుకోవాలని సూచించారు.

## విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన దారపనేని



**కనిగిరి అక్టోబర్ 1 అంకుశం న్యూస్:** కనిగిరి నియోజకవర్గం కనిగిరి ఏఎంసి మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ కనిగిరి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, వారి కుటుంబ సభ్యులకు, నియోజకవర్గంలోని ప్రజలందరికీ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. జగన్మాత అయిన దుర్గాదేవి మహిషాసురుడనే రాక్షసునితో తొమ్మిది రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భమున పదవరోజు ప్రజలంతా సంతోషముతో పండుగ జరుపుకునే విజయదశమి దసరా పండగ అని తెలిపారు. అదృష్టం, సంపదకు గుర్తుగా వస్తువులను శుభ్రం చేసి వాటిపై ప్రార్థనలు చేస్తూ పూజిస్తారని, తొమ్మిది రోజులు దుర్గాదేవిని వివిధ అలంకార రూపాలలో భక్తులకు దర్శనం ఇచ్చి, దుర్గాదేవి కృపకు భక్తులు పాత్రులవుతారని ఈ విజయదశమి పండుగను నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆనందంతో, అహల్లాదంగా జరుపుకోవాలని దారపనేని చంద్రశేఖర్ ఆకాంక్షించారు.

## చేనేత రంగంలో చేసిన విశేష సేవలకు ధర్మవరం చేనేత నాయకులు పల్లెం కృష్ణ కు జాతీయ అవార్డు!



**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 1:** ధర్మవరం పట్టణం నేసే పేట కు చెందిన 15 వార్డు టీడీపీ చేనేత నాయకులు పల్లెం కృష్ణ కు హైదరాబాద్ జాతీయ అవార్డు లభించింది. ప్రముఖుల సమక్షంలో ఈ అవార్డు ఆయన అందుకున్నారు. పల్లెం కృష్ణ కు ఎక్సలెన్స్ అవార్డు లభించడం పట్ల పలువురు చేనేత కార్మికులు, మహిళలు ఆయనకు అభినందనలు తెలియజేసారు.

## భూగర్భ జలాలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలి

- నీటి సంరక్షణ సంఘాలను ఏర్పాటు చేయాలి.
- అన్ని చెరువులలో నీటి ట్యాంకులలో శాశ్వతంగా నీరు ఉండేలా చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్.




**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి- సెప్టెంబరు,11 :** శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోజిల్లాలో ఒక సంవత్సరంలో గా అన్ని చెరువులలో, నీటి ట్యాంకులలో శాశ్వతంగా నీరు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఇరిగేషన్ అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ... జిల్లాలో ఉన్న అన్ని ఇరిగేషన్ ట్యాంకులలో నీటిని నింపేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నీరు వృధా కాకుండా నీటి సంరక్షణ పనులను చేపట్టాలని అన్నారు. ఒక సంవత్సరం కాలంలో గా జిల్లాలో ఉన్న అన్ని చెరువులు, నీటి ట్యాంకులలో శాశ్వతంగా నీరు ఉండేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫారం పాండ్లను నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. వ్యవసాయ విస్తరణను పెంచాలన్నారు. వ్యవసాయ పంటలపై శ్రద్ధ చూపాలని అన్నారు. మండల స్థాయిలో నీటి సంరక్షణ సంఘాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం నీటి నిల్వ లు ఎంత ఉండేది, ఎంత మేర నీటిని ఖర్చు చేసేది, పంటలకు ఎంత నీటి అవసరం తదితర వివరాలను తెలపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చిన్న నీటిపారుదల శాఖ ఈ ఈ గురుమూర్తి, డి ఈ గంగాద్రి, ఏఈ షబానా, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఇంచార్జ్ పిడి శ్రీలక్ష్మి, హంద్రీనీవా సుజల స్రవంతి ఎస్ ఈ రాజా స్వరూప్, డి ఈ మురళి తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి




**రాప్తాడు, అంకుశం న్యూస్ అక్టోబర్ 1:** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గ్రామ సచివాలయ ఉద్యోగులు డిప్యూటీ ఎంపీడీఓ సాకే ప్రేమ్ కుమార్ కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. సచివాలయ ఉద్యోగులు మాట్లాడుతూ వాలంటీర్లు చేయాల్సిన పనిని తమకు అప్పగించారని, తక్షణమే విరమించుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం సర్వేల పేరుతో ఉద్యోగులను మానసిక ఒత్తిడికి గురి చేస్తోందన్నారు. ఇతర శాఖల ఉద్యోగుల మాదిరిగానే తమకు కూడా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. నేడు మహాత్మ మా ఘోష వినండి అంటూ వాట్సప్ స్టేటస్ అప్లోడ్ చేస్తామన్నారు. నాలుగవ తేదీన జిల్లా స్టీరింగ్ కమిటీల సన్నాహక సమావేశం, 5వ తేదీన రాజమహేంద్రవరం వేదికగా ప్రాంతీయ సభ నిర్వహిస్టామన్నారు.

## రైతులు వినియోగించే ట్రాక్టర్లు యంత్రాలపై జీఎస్టీ తగ్గించడం శుభ పరిణామం



**రాప్తాడు, అంకుశం న్యూస్, అక్టోబర్ 1:** రైతులు వినియోగించే ట్రాక్టర్లు యంత్ర పరికరాలపై జీఎస్టీ 12శాతం నుండి 5% కు తగ్గడంతో 7% పొదుపు అవుతుందని, ఇది శుభ పరిణామమని వ్యవసాయ అధికారి కృష్ణ చైతన్య అన్నారు. సూపర్ జీఎస్టీ సేవింగ్స్ లో భాగంగా మంగళవారం రాప్తాడు మండల కేంద్రంలో కలిసి వ్యవసాయ ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ఏఓ కృష్ణచైతన్య మాట్లాడుతూ రైతులకు వ్యవసాయానికి వాడు టైర్లు, విడి భాగాల పై జీఎస్టీ13శాతం నుండి 5% కు తగ్గడంతో 13శాతం పొదుపు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి.విజయకుమారి, డిప్యూటీ ఎంపీడీఓ సాకే ప్రేమ్ కుమార్, సర్పంచ్ సాకే తిరుపాలు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గంగులకిష్ట, మండల ఉపాధ్యక్షుడు జూటూరు రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ అచ్యుత్, ఏఈఓ సుజిత, వీహెచ్ఏలు గిరి, సోనీ, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందాలి

- : ఈరోజు సాయంత్రంలోపు 99 శాతం పెన్షన్లను పంపిణీ పూర్తి చేస్తాం
- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్
- : అనంతపురం నగరంలోని బుడ్డప్ప నగర్ లో ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసిన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..





**అంకుశం న్యూస్ అనంతపురం, అక్టోబర్ 01 :** అనంతపురం నగరంలోని బుడ్డప్ప నగర్ లో ఉన్న రాజేంద్ర మున్సిపల్ హైస్కూల్ వద్ద బుధవారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పెన్షన్లను స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇంతకుముందు పెన్షన్ ఎంత వస్తోంది.. ఇప్పుడు ఎంత వస్తోంది అంటూ ఆరా తీశారు. పెన్షన్ ఇచ్చేటప్పుడు ఎవరైనా డబ్బులు అడుగుతున్నారా, ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ అందిస్తున్నారా అంటూ ఆరా తీయగా, లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు.

- లిఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈరోజు అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పెన్షన్లను లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేయడం జరిగిందన్నారు. అర్బన్ నియోజకవర్గంలో 22 కోట్ల 75 లక్షల రూపాయల పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతోందని, ఉదయం నుంచి పెన్షన్ లను పంపిణీ చేస్తున్నామని, ఇప్పటికే 52 శాతానికి పైగా పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు.

- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యేతో పాటు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. లబ్ధిదారులు ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను స్వయంగా అందజేసి వారి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరిగిందన్నారు. సచివాలయ ఉద్యోగులు స్వయంగా వచ్చి ఇంటి వద్దనే పెన్షన్లను అందిస్తున్నారని లబ్ధిదారులు తెలియజేశారని, పెన్షన్ల పంపిణీలో ఫిర్యాదులు లేవన్నారు. జిల్లాలో 2,79,933 పించనుదారులకు రూ.124.77 కోట్లను ఈరోజు ప్రభుత్వం తరపునుంచి అందజేయడం జరుగుతోందన్నారు. ఉదయం 9:30 గంటలలోపనే సుమారు 52 శాతం పెన్షన్లను లబ్ధిదారులకు ఇవ్వడం జరిగిందని, ఈరోజు సాయంత్రం లోపల 99 శాతం పెన్షన్లను లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి అందజేస్తామన్నారు. అర్బన్, రూరల్ ప్రాంతాల్లో సచివాలయ సిబ్బంది అందరూ పెన్షన్ల పంపిణీ పని మీదనే ఉన్నారన్నారు. డిఆర్డిఏ నుంచి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకొని కంట్రోల్ రూమ్ నుంచి పెన్షన్ల పంపిణీని మానిటర్ చేయడం జరుగుతోందన్నారు.

- ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, డిప్యూటీ కమిషనర్ పావని, నగరపాలక సంస్థ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసింహ, టౌన్ తహసిల్దార్ హరికుమార్, స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా ఆయుధ పూజ









- పోలీసులు వినియోగించే అన్ని రకాల తుపాకులకు, వాహనాలకు ప్రత్యేక పూజలు
- జిల్లా ప్రజలు సుఖశాంతులతో జీవించేలా ఆశీర్వదించాలని దుర్గామాతను ప్రార్థించిన జిల్లా ఎస్పీ

అనంతపురం జిల్లా అనంతపురం నగరంలోని అనంతపురం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో దసరా పర్వదినం పురస్కరించుకుని పోలీసులు వినియోగించే ఆయుధాలకు మరియు వాహనాలకు బుధవారం ఆయుధ పూజ ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఈ పూజా కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా పోలీసు ఆయుధగారం ఆవరణలో దుర్గామాత చిత్రపటాన్ని మరియు అన్ని రకాల తుపాకులను అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. కర్పూర హారతి ఇచ్చి జిల్లా ప్రజలు సుఖశాంతులతో జీవించేలా ఆశీర్వదించాలని దుర్గామాత చిత్ర పటాన్ని ప్రార్థించారు. అనంతరం మోటారు ట్రాన్సుపోర్టు విభాగానికెళ్లి పోలీసులు నిత్యం వినియోగించే ద్విచక్ర వాహనాలు, కార్లతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు మరియు అల్లరి మూకలను చెదరగొట్టేందుకు ఉపయోగించే వాటర్ కేనన్ ... మందు పాతరలు నిర్వీరం చేసే వజ్ర వాహనాలకు ఎస్పీ పూజలు చేశారు. అనంతరం పొడగించిన సబ్సిడరీ క్యాంటీన్ భవనాన్ని ప్రారంభించి ఆయుధ పూజ చేశారు. ఆతర్వాత డిపిఓ ముందు ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన ఫిరంగి వద్ద మరియు పోలీస్ పెట్రోల్ బంకులలో నిర్వహించిన ఆయుధ పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ జగదీష్ తో పాటు ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, అనంతపురం అర్బన్ %ఉ% రూరల్ డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, వెంకటేశులు, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, సి.ఐ లు ధరణీ కిశోర్ , క్రాంతికుమార్ , జగదీష్ , శ్రీకాంత్ , శాంతిలాల్ , వలీబాషా, జయపాల్ రెడ్డి, ఆర్ ఐ లు పవన్ కుమార్ , మధు, బి సూపరింటెండెంట్ ప్రసాద్ , పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , జాఫర్, గాండ్ల హరినాథ్, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# అనంతలోజీఎస్టీ తగ్గింపుపై రైతన్నల సంబరం..

- స్వయంగా ట్రాక్టర్ నడిపి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- ఇది రైతు పక్షపాత ప్రభుత్వమన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్





**అంకుశం న్యూస్ అనంతపురం, అక్టోబర్ 01 :** ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. బుధవారం జీఎస్టీ తగ్గింపు పై అనంతపురం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే దగ్గుపాటి స్వయంగా ట్రాక్టర్ నడిపి అందర్నీ ఆకర్షించారు. ఎమ్మెల్యే దగ్గుపాటితో పాటు ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేష్, వ్యవసాయశాఖ అధికారులు, రైతులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు. క్లాక్ టవర్ నుంచి సప్తగిరి సర్కిల్ వరకు వందలాది ట్రాక్టర్లతో ఈ ప్రదర్శన సాగింది. టిడిపి నాయకులు కార్యకర్తలు, రైతులు పచ్చ కండువాలతో ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు వల్ల అత్యధికంగా ప్రయోజనాలు పొందుతున్నది వ్యవసాయ రంగం అన్నారు. ఈ ఐదారు రోజుల్లోనే వందల సంఖ్యలో ట్రాక్టర్లు కొనుగోలు చేశారన్నారు. గతంలో 12 శాతం ఉన్న జీఎస్టీ 5 శాతానికి తగ్గించడంతో రైతులు వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు వంటివి కొనుగోలు చేస్తున్నారన్నారు. గతంలో డ్రిప్పుపై 18 శాతం ఉన్న జీఎస్టీని ఐదు శాతానికి తగ్గించారన్నారు. అందులో 2.5శాతం రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఈ ఏడాదిలోనే లక్ష ఎకరాలకు పైగా డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందించినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. గత పాలనలో ఒక ఎకరానికి కూడా డ్రిప్పు అందించిన పాపాన పోలేదన్నారు. గతంలో అనంతపురం జిల్లాని అంతా కరవు ప్రాంతం అనే వారని.. కానీ ఇప్పుడు హార్టికల్చర్ హబ్ గా మార్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తిగా గాలికి వదిలేస్తే.. కేవలం వందరోజుల్లో కాల్వ సామర్థ్యాన్ని 1800 నుంచి 3800 క్యూసెక్కులు పెంచారన్నారు. 3500 కోట్లు ఖర్చు చేసి.. 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న కుప్పానికి కూడా నీరు తీసుకెళ్లారన్నారు. జీఎస్టీ తగ్గింపు ద్వారా రైతులే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేకూరుతోందని.. ప్రజల తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# పాడి రైతులకు మరింత మెరుగైన సేవలు అందిస్తాం-జోనల్ మేనేజర్ డాక్టర్ సాగర్

- సంఘం డైరీ ప్రోత్సాహకాలు తో పాడి పాడి రైతుల అభివృద్ధికికృషి
- సంఘం డైరీ పాలు సేకరించడంలో అనపర్తి బిఎంసి ముందంజ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 01:** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అనపర్తి సంఘం డైరీ ప్లాంట్లు నాలుగో వార్షికోత్సవ సందర్భంగా పాడి రైతులు ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా జోనల్ మేనేజర్ డాక్టర్ సాగర్ పాల్గొన్నారు. నాలుగవ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మేనేజర్ మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా అనపర్తి లో బిఎంసి ప్రారంబించడం ఎంతో సంతోషంగా ఉందని ఎంతో మందికి ఉపాధి కలగడంతో పాటు ఇక్కడ కొనుగోలు మొదలు పెట్టిన కొత్తలో 500 లీటర్లు పాలు తో ప్రారంభమై సుమారు 98 గ్రామాపరిధిలో విస్తరించి సుమారు15000 లీటర్లుతో ముందంజలో ఉందని అంతే కాకుండా క్వాలిటీ పాలు సేకరించడంలో కూడా అనపర్తి బిఎంసి ముందంజలో ఉందని అందుకు సహకరించిన రైతులకు, ఏజెంట్లకు సంఘం డైరీ తరుపున ధన్యవాదాలు తెలియచేశారు. అంతే కాకుండా అనపర్తి పరిధిలో నిలకడగా పాలు పంపుతూ BMC అభివృద్ధి కి సహకరించిన వారందరకీ కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా వర్కర్స్ కి భోజనాలు తో పాటు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ ఇన్చార్జి దివాకర్ రావుతో పాటు రైతులు, ఏజెంట్లు, సూపర్ వైజర్స్ శివ ప్రకాష్, వెంకట్రావు, శ్రీనివాస్, లేబ్ స్టాప్, మిల్క్ ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్స్, క్యాజువల్స్ పాల్గొన్నారు.



## జిల్లా ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలు

- జిల్లా ఎస్పీ పి.జగదీష్
- ప్రజలందరూ సుఖసంతోషాలతో పండుగ జరుపుకోవాలని విజ్ఞప్తి
- దేవి ఉత్సవాలు జరిగే దేవాలయాల వద్ద పటిష్ట బందోబస్తు
- దొంగతనాలు జరుగకుండా ప్రత్యేక నిఘా
- పాపిల్లాన్ మొబైల్ డివైస్ ద్వారా అనుమానితులను చెక్ చేస్తున్న పోలీసులు



**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం అక్టోబర్ 1:** అనంతపురం జిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ పి.జగదీష్ విజయ దశమి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలోని ప్రతీ ఒక్కరూ సుఖసంతోషాలతో దసరా పర్వదినాన్ని జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. దేవి నవరాత్రి ఉత్సవాలు మరియు దసరా వేడుకల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు చేపట్టారు. దసరా ఉత్సవాలు జరిగే దేవాలయాలు, నవరాత్రి ఉత్సవాలు జరిగే అమ్మవారి ఆలయాలు, శమీ వృక్షాలున్న ప్రదేశాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా బందోబస్తుతో పాటు ఆయా పరిసరాలలో దొంగతనాలు జరుగకుండా ప్రత్యేక నిఘా వేశారు. గస్తీ పెంచారు. మొబైల్ సెక్యూరిటీ హ్యాండ్ హెల్డ్ డివైస్ (పాపిల్లాన్ మొబైల్ డివైస్) ద్వారా అనుమానితులను చెక్ చేస్తున్నారు. వీటితో పాటు డ్రోన్ కెమేరాలను ఎగురవేసి భక్తాదుల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, నేరాల నియంత్రణపై దృష్టి సారించారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పరిటాల సునీత, శ్రీరామ్

మహిషాసుర మర్దిని అవతారంలో దర్శనమిచ్చిన ఎల్లమ్మ అమ్మవారు

అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన పరిటాల కుటుంబ సభ్యులు





**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 1:** రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కుటుంబ సభ్యులతో కలిసి దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్నారు. రామగిరి మండలం వెంకటాపురంలో ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారు ప్రతిరోజు ఒక రూపంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. మంగళవారం మహిషాసుర మర్దిని అవతారంలో ఎల్లమ్మ అమ్మవారు దర్శనమిచ్చారు. ఎమ్మెల్యే పరిటాల సునీత పరిటాల శ్రీరామ్ పెళ్లిరోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలసి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోడలు పరిటాల జ్ఞానతో కలిసి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు అందరిమీద ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ దంపతులు ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అబద్ధాల బండారం బట్టబయలు అంటూ మాజీ ఎమ్మెల్యే ఎద్దేవా




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 01:** రామకృష్ణారెడ్డీ నీకు ముని శాపం ఏమైనా ఉందా... నిజం మాట్లాడితే తల వెయ్యి చెక్కలు అవుతాయా? అందుకేనా ఎప్పుడూ అబద్ధాలే మాట్లాడుతావు... ఒక్కసారైనా నిజం చెప్పలేవా, యూట్యూబ్ ఛానల్ ఇంటర్వ్యూలో చెప్పిన అన్ని వ్యాఖ్యలు అసత్యమే... 2014 - 2019 మధ్య కాల్ మనీ కేసుల పేరుతో ఫైనాన్స్ వ్యాపారులను వేధింపులు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అరాచకాలు... కాలువలో పడేసిన ప్రామిసరీ నోట్లు, కొంత మంది ప్రామిసరీ నోట్లు కాల్చేశారు - నష్టపోయిన ఫైనాన్స్ వ్యాపారులు, ప్రతిపక్ష వ్యాపారుల ఇళ్లపై పోలీసు రైడ్లు, ప్రామిసరీ నోట్ల స్వాధీనం, 2014-2019 మధ్య నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న రోజుల్లో ఫైనాన్స్ వ్యాపారులకు తీవ్ర ఇబ్బందులు, వ్యాపారులు బహిరంగ సభ పెట్టకుండా బెదిరింపులు, మీటింగ్‌లు రద్దు చేయించలేదా అన్యాయాలు ఎప్పటికీ మర్చిపోని వ్యాపార వర్గం. ఇటీవల ఒక యూట్యూబ్ ఛానల్ ఇంటర్వ్యూలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలు వాస్తవం కాదు అంటూ మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ... ఫైనాన్స్ వ్యాపారుల పట్ల రామకృష్ణారెడ్డి చూపుతున్న "ప్రేమ" అంతా నకిలీ అని, నిజానికి 2014-2019లో ఎమ్మెల్యేగా ఉన్న కాలంలోనే ఈ వ్యాపారులపై ఎన్నో అన్యాయాలు జరిగాయని గుర్తుచేశారు. ఆ కాలంలో కాల్ మనీ కేసుల పేరిట ఫైనాన్స్ వ్యాపారులను వేధించడమే కాక, రాజకీయ వ్యతిరేకుల ఇళ్లపై పోలీసు రైడ్లు జరిపించి ప్రామిసరీ నోట్లను స్వాధీనం చేయించుకున్నారని ఆయన పేర్కొన్నారు. నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అరాచకాలతో భయభ్రాంతులకు గురైన ఫైనాన్స్ వ్యాపారులు లక్షల విలువైన ప్రామిసరీ నోట్లు కాలువల్లో పడేయాల్సి వచ్చింది. ఆ చర్యల వలన అనేక మంది వ్యాపారులు తీవ్రమైన ఆర్థిక నష్టాలను చవిచూశారు. అదేవిధంగా, ఫైనాన్స్ వ్యాపారులు తమ సమస్యలపై బహిరంగ సభ పెట్టాలని ప్రయత్నించగా, ఆ మీటింగ్‌లు జరగకుండా రామకృష్ణారెడ్డి అనుచరుల ద్వారా బెదిరింపులు జరిగాయని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. పొలమూరులో కూడా మీటింగ్ పెట్టే ప్రయత్నం చేసినప్పుడు, హాజరయ్యే వారిపై కేసులు పెడతామని రామకృష్ణారెడ్డి అనుచరులు భయపెట్టారని ఆయన గుర్తు చేశారు. ఫైనాన్స్ వ్యాపారులు కష్టపడి అభివృద్ధి సాధించారు. కానీ 2014-2019 మధ్య నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాలనలో వ్యాపారుల అభివృద్ధి రెండు మూడు సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోయిందని ఆ వర్గం ఆవేదన వ్యక్తం చేసిందని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల ఏది మర్చిపోలేదు ఆ అన్యాయాలను ఎప్పటికీ మర్చిపోరని, ఈ రోజుల్లో ఆయన ఇంటర్వ్యూలో చెబుతున్న మాటలన్నీ "పచ్చి అబద్ధాలు" అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. త్వరలోనే ఆయన చెప్పిన ఇతర వ్యాఖ్యలపై కూడా వాస్తవాలు బయటపెడతానని మాజీ ఎమ్మెల్యే అన్నారు.

## 37 వార్డులో అంధులకు పెన్షన్ అందజేత!



**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 1:** ధర్మవరం 37 వార్డులో అంధులకు వికలాంగుల పెన్షన్ ను స్థానిక టీడీపీ నాయకులు చారుగుండ్ల ఓమ్ ప్రకాష్ అందజేశారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో యన్. టి ఆర్. భరోసా పెన్షన్ లను అర్హులైన వారికి అందరికీ అందజేయడం జరుగుతోందని అన్నారు.